సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
ఆదివారం 08 అక్టోబర్ 2023 పేజీలు 8



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

జగన్‌ది కళ్లుండి

# చూడలేని కబోది పాలన

## టీడీపీ ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి కళ్లుండి చూడలేని కబోధి పాలన అని, ఈ కొవ్వొత్తుల వెలుగులు అయినా ఆయనకు కనువిప్పు కలిగించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు హితవు పలికారు. శనివారం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద కాంతితో క్రాంతి కార్యక్రమం కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించారు. ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డికి తనకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమ అధినేత చంద్రబాబునాయుడుపై

మిగతా 2లో

మౌలిక వసతులు...

# ఒడిఒడిగా అడుగులు

- బొగ్గులైన్ వాసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఫోకస్
- ప్లాట్ల విభజన పూర్తి
- తాత్కాలిక రోడ్లు... కరెంట్ పోల్స్ ఏర్పాటు
- శరవేగంగా సాగుతున్న పనులు
- సమన్వయంతో ప్రభుత్వ శాఖల ప్రత్యేక దృష్టి



పనులను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్



లే అవుట్ దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లా కేంద్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య చిచ్చు రాజేసిన బొగ్గులైన్ వాసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. బొగ్గులైన్ బాధితులకు మౌలిక వసతులను కల్పించే దిశగా అధికార యంత్రాంగం

మిగతా 2లో



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జి.సృజన

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

వందశాతం

# జీఈఆర్ సాధించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** వందశాతం జీఈఆర్ సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. వైద్యాధికారులు ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలు ముఖ్యమంత్రి ఈ నెల 11న ప్రారంభం చేసే అవకాశం ఉందని, కాలనీల్లో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, జడ్పీ సీఈవో, హౌసింగ్ పీడీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అట్టహాసంగా

# ఆర్‌యూ మహిళా క్రీడా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని సెయింట్ జోసెఫ్ కళాశాలో శనివారం రాయలసీమ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళా క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆనందరావు, సెట్కూరు సీఈవో సివి.రమణ, కేడీసీఆర్ కమిషన్ ఉమెన్ మెంబర్ నాజిమాకౌసర్, విశ్వవిద్యాలయ క్రీడల సెక్రటరీ డాక్టర్ శివకిషోర్ హాజరాయ్యరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మగవారికి ధీటుగా క్రీడల్లో తమ

మిగతా 2లో



గౌరవ వందనం చేస్తున్న క్రీడాకారిణులు

అప్పుల బాధతో

## రైతు ఆత్మహత్య

2లో

పందుల బెడద...

## అన్నదాతలకు వ్యధ

8లో

కన్యకాపరమేశ్వరిదేవి

శరన్నవరాత్రోత్సవాలకు

## భారీ ఏర్పాట్లు

8లో

ఎమ్మెల్యేగా గెలిపిస్తే

# కర్నూలు రూపురేఖలు మారుస్తా : టి.జి భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే కర్నూలు రూపురేఖలు మారుస్తానని కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని 11 వ వార్డు పరిధిలోని ఎర్రబురుజులో ఆయన బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు గ్యాస్, కరెంటు, నిత్యావసర సరుకుల ధరలు

మిగతా 2లో



(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టిని సారించింది. కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలు బొగ్గులైన్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని సారించారు. కుందూ లే అవుట్‌లో ప్లాట్ల విభజన పూర్తయింది. తాత్కాలిక రోడ్లను, కరెంట్ పోల్స్‌లను వేశారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనులు శరవేగంగా సాగుతున్నాయి. నంద్యాల మున్సిపాలిటితోపాటు రెవెన్యూ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ శాఖలు తమ పనులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా అడుగులు ఒడిఒడిగా వేస్తున్నాయి. బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె వరకు అభివృద్ధిలో భాగంగా రూ.14 కోట్లు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైన విషయం పాఠకులకు విధితమే. ఆ రహదారికి ఇరువైపు పేద, బడుగు, బలహీన వర్గాలు ఎన్నో ఏళ్ళ నుంచి తాత్కాలిక గృహాలను ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. కొద్దిరోజుల క్రితం అధికార యంత్రాంగం 64 తాత్కాలిక దుకాణాలను తొలగించడంతో రాజకీయ రంగు పులుముకుంది. అధికార ప్రతిపక్షాలు బాధితుల పక్షాన ఉన్నామంటూ మాటల యుద్ధాన్ని సాగించుకున్నాయి. బాధితులకు

మౌలిక వసతులు ...

# ఒడిఒడిగా అడుగులు

మౌలిక వసతులను కల్పించిన తర్వాతనే గృహాలను తొలగించాలని ప్రతిపక్ష తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్, టీడీపీ సీనియర్ నేత ఏవి సుబ్బారెడ్డిలు కలెక్టర్‌ను కలసి సమస్యను వివరించారు. స్పందించిన కలెక్టర్ మౌలిక వసతులను కల్పించిన తర్వాతనే బాధితులు స్వచ్ఛందంగా వెళ్ళె ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయం విధితమే.

అధికార వైసీపీ ఎమ్మెల్సీ శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కలెక్టర్‌ను కలసి ఆ వైపుగా పనులను పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ అధికార యంత్రాంగంతో సమావేశం ఏర్పాటు చేసి మౌలిక వసతుల కల్పనను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో మున్సిపాలిటి, రెవెన్యూ, విద్యుత్‌శాఖలు మొదటి విడతగా రంగంలోకి దిగాయి. మున్సిపాలిటి రూ. 46 లక్షల నిధులను కేటాయించింది.


పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే

లే అవుట్‌లో అంతర్గత రహదారులను ఏర్పాటు చేసింది. విద్యుత్ శాఖ రూ. 5 లక్షలు ఖర్చు పెట్టి పోల్స్‌లను ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ రూ. లక్ష ఖర్చు పెట్టి ప్లాట్లను విభజించింది. రహదారి నిర్మాణంలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోనున్న 534 మంది బాధితులను గుర్తించారు. అందులో 287 మంది బాధితులకు కుందూ వద్ద ప్లాట్లను కేటాయించారు. 209 మంది బాధితులకు టిడ్ కో గృహాలను కేటాయించారు. మరో 38 మంది బాధితులకు పట్టాలను ఇచ్చారు. కుందూ వద్ద ప్లాట్లు ఇచ్చిన 287 మంది బాధితులకు మౌలిక వసతులను కల్పించే దిశగా అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు లే అవుట్‌లో మకాం వేశాయి. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి పనులను ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీనివాసులు, సర్వేయర్ సహదేవుడు, విద్యుత్‌శఖాఖ ఏడి అంథోని రాజ్, హౌసింగ్ పిడి వెంకట సుబ్బయ్య, ఇఇ వెంకటేశ్వర్లు లే అవుట్‌లో పనులను పర్యవేక్షిస్తున్నారు. మౌలిక వసతులను కల్పించాలన్న లక్ష్యంతో అధికార యంత్రాంగం ముందుకు సాగుతుంది.

## జగన్‌ది కళ్లుండి చూడలేని కబోది పాలన

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేయించి ఏదో సాధిద్దామని అనుకున్నాడు కాని సరైన ఆధారాలు చూపలేక అభాసు పాలవుతున్నాడని విమర్శించారు. అరెస్టు చేసి జైలుకు పంపించినంత మాత్రాన నేరం చేసినట్లు కాదని, రాత్రి తర్వాత పగలు వస్తుందన్న విషయం జగన్ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, పి.రవికుమార్, సత్రం రామక్రిష్ణుడు, మహిళా నాయకురాలు సుకన్య, రామలక్ష్మి పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆర్‌యూ మహిళా క్రీడా పోటీలు

(మొదటిపేజీ తరువాయి)


పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులు

సత్తా చాటి దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, వివిధ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు, మేనేజర్లు, శిక్షకులు, క్రీడాకారిణిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే

## కర్నూలు రూపురేఖలు మారుస్తా : టి.జి భరత్

(మొదటిపేజీ తరువాయి)

పెరిగాయని మొరపెట్టుకున్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వస్తే అన్ని ధరలు నియంత్రణలో ఉంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. అందరి పనితీరును చూసిన ప్రజలు తనకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కర్నూలును అభివృద్ధి చేస్తానని, పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతం రూపురేఖలే మారిపోతాయన్నారు. ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో మోసపూరిత మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దని కోరారు. తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, నేతలు అనంతయ్య, మధుబాబు, సురేష్, రవి, శ్రీను, జగదీష్, ఈశ్వర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్‌డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** క్లాప్ డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాధాక్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఏపీలో క్లాప్‌డ్రైవర్లుగా పనిచేస్తున్న 98మంది డ్రైవర్లు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 9నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉండటంతో డ్రైవర్లు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లాప్ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఉద్యమానలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు రామాంజనేయులు, నాగేశ్వరరావు, విజయ్, నిర్మల, ఉమాదేవి పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగింపు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని కేతవరం గ్రామంలోని స్మశానవాటికలో పెరిగిన కంపచెట్లను సీఐటీయూ ఆధ్వర్యంలో తొలగించారు. శనివారం సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్మశానవాటికలోకి రావడానికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలియజేడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగరాజు, మేకల రంగస్వామి, శ్రీనివాసులు, బుగ్గరాముడు, మేకల సిద్ధయ్య, లక్ష్మన్న పాల్గొన్నారు.

## హిందూ సమాజం సంఘటితం కావాలి

– కొనసాగుతున్న శౌర్య జాగరణ యాత్ర


మాట్లాడుతున్న నందిరెడ్డి సాయిరెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** 80శాతం మంతి హిందువులు నివసించే భారతదేశంలో హిందూ సనాతన ధర్మంపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు హిందూ సమాజం సంఘటితం కావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. వీహెచ్‌పీ షష్ట్యబ్ది ఉత్సవాల సందర్భంగా చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర కర్నూలు మండల పరిధిలో కొనసాగుతుంది. శనివారం వెంకాయపల్లె, పడిదంపాడు, పసుపుల గ్రామాల మీదుగా సూదిరెడ్డిపల్లె గ్రామానికి చేరుకుంది. ఈ యాత్రను బీజేపీ నాయకులు బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ యాత్ర సభకు ముఖ్యవక్తగా నందిరెడ్డి సాయిరెడ్డి హాజరై మాట్లాడుతూ హిందూ సమాజం తూలనాడితే వ్యతిరేకతను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. వీహెచ్‌పీ ప్రారంభమైనప్పటి నుంచి 135దేశాల్లో తన కార్యకలాపాలు నిర్వహిస్తుందని, 75వేల గ్రామాల్లో గ్రామ సమిథులను నిర్మాణం చేసి 20లక్షల మంది సభ్యులతో 7వేలమంది పూర్తి సమయ కార్యకర్తలతో పనిచేస్తుందన్నారు. హిందూ సమాజం యొక్క సంస్కారం, సేవ, సురక్షల కోసం జాతి సమైక్యత కోసం వీహెచ్‌పీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ తూముకుంట ప్రతాప్‌రెడ్డి, విభాగ్ సేవా ప్రముఖ్ గురుమూర్తి, యాత్ర రాష్ట్ర నిధి ప్రముఖ్ నీలి నరసింహ, స్వాగత సమితి కార్యదర్శి మాళిగ భానుప్రకాష్, రాజేష్, సురక్ష ప్రముఖ్ శివశంకర్, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు రామక్రిష్ణ, భూపాల ఆచారి, ఈపూరి నాగరాజు, సురేష్, బోయ నాగరాజు, బీజేపీ నాయకులు మీసాల ప్రేమ్‌కుమార్, కల్లూరునాగరాజు, చల్లా దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న స్పేస్ ఎగ్జిబిషన్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగర శివారులోని జి.పుల్లారెడ్డి కళాశాల ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్పేస్ ఎగ్జిబిషన్ కొనసాగుతోంది. శనివారం రెండోరోజున 75పాఠవాలలు, 32కళాశాలలు, నగర ప్రజలు కలిపి 9వేలమంది సందర్శకులు చూడటానికి వచ్చారు. ఆదివారంతో ఈ ప్రదర్శన ముగిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇస్రో బృందం తెలిపింది. ఈ ప్రదర్శనను డీఈవో రంగారెడ్డి సందర్శించారు.


సందర్శనకు వచ్చిన విద్యార్థులు

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

### రైతు జయరాముడికి బ్యాంకు ఇటీవల అప్పు నోటీసు అందజేత..


మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబసభ్యులు


రైతు జయరాముడు (ఫైల్)

**ఆలూరు,మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలంలోని మనేకుర్తి గ్రామ పంచాయతి పరిధిలోని అంగసకల్లు గ్రామంలో నివసిస్తున్న రైతు నేసే జయరాముడు(55) అప్పుల బాధ తాళలేక పొలంలో చెట్టుకు తన పంచతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామంలో తనకున్న సుమారు నాలుగు ఎకరాల పొలంతో పాటు మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం సాగించేవాడు. అయితే తన ఆరు మంది కూతుర్లలో 5 మందికి పెళ్లిళ్లు చేయడానికి పంటల పెట్టుబడికి ఆలూరు సొసైటి బ్యాంకులో 2,70,000 రుణం తీసుకున్నారు. అయితే అది వడ్డీతో సహా దాదాపు 5,90,544 రూపాయలు అయ్యింది. దీంతో బ్యాంకు అధికారులు ఇటీవల రైతు జయరాముడికి నోటీసులు అందచేశారు. ఒక పక్క బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించలేక మరొక వైపు బయట తీసుకున్న అప్పులు కట్టలేక ఈ ఏడాది వర్షాలు కూడా సరైన సమయంలో కురువక పంటలు దెబ్బతినడంతో అప్పులు మీద అప్పులు పెరగడంతో గత్యంతరం లేక శుక్రవారం రాత్రి భార్య ఉచ్చీరమ్మకు దేవాలయంలో పడుకుంటానని చెప్పి తన పొలంలో తాను కట్టుకున్న పంచతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం కొందరు మహిళలు పొలానికి వెళ్తుండగా చెట్టుకు వేలాడుతున్న జయరాముడిని గుర్తించి కుటుంబసభ్యులకు విషయం తెలిపారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతామన్నారు. మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోష్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక భార్య ఉచ్చీరమ్మ, కూతుర్లు రోధించారు. ప్రభుత్వం జయరాముడి కుటుంబాన్ని ఆదుకోవాలని వామపక్ష నాయకులు భూపేష్, నారాయణస్వామి, తెదేపా నాయకులు మనేకుర్తి రాజశేఖర్, దేవేంద్ర, వెంకటేష్, శేకన్న, యంకన్నలు కోరారు.



బ్యాంకు నుండి రైతుకు అందిన అప్పు నోటీసు

ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఎరువులు, పురుగు మందులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. శనివారం పట్టణంలోని రిటైల్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నంద్యాల సహ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్‌తో కలసి మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శివ సంతోష్‌రెడ్డి ఏజెన్సీస్, న్యూ వసువాహిని ఏజెన్సీస్‌లలో తనిఖీలు నిర్వహించారు. అయితే న్యూ వసు వాహిని ఏజెన్సీలో రూ.48 వేల విలువ చేసే ఎరువులను సరైన ధృవ పత్రాలు లేని కారణంగా స్టాక్‌ను నిలుపుదల చేశామన్నారు. వారు మాట్లాడుతూ యూరియా, భౌతిక విలువలు, ఈ పాస్ మిషన్‌లలో ఉన్న స్టాక్ వివరాలను సరి చూశామన్నారు. ఎరువుల స్టాక్‌లను, బిల్లులను తనిఖీ చేశామని తెలిపారు. మండలంలోని ఎరువులు, పురుగు మందుల యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతులు ఉన్న ఎరువులు మాత్రమే అమ్మాలని, ప్రతిరోజు స్టాక్ బోర్డును అప్‌డేట్ చేయాలని ఎరువులు కొన్న ప్రతి రైతుకు బిల్లులు కచ్చితంగా ఇవ్వాలన్నారు.

వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం


చెక్కులను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ చేతులమీదుగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్ ఛైర్మెన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో పట్టణానికి మరియు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అనారోగ్యంతో మరియు ఆర్థిక పరిస్థితి బాగోలేక బాధ పడుతున్న వారికి ముగ్గురికిగాను 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే యనకండ్ల గ్రామానికి చెందిన ముగ్గురు మతిస్థిమితం లేని పిల్లలకు జీవితాంతం 3వేల రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని వసుధా ఫౌండేషన్ గతంలో కూడా విద్యార్థులకు పుస్తకాలు మరియు ఉపకార వేతనాలు కరోనా సమయంలో 10మందికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో వసుధా ఫౌండేషన్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. దాదాపు 15 సంవత్సరాల నుండి వసుధా ఫౌండేషన్ సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పక్కీరారెడ్డి, ఖాదర్, లాయర్ నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, మండల వ్యవసాయాధికారి ప్రసాదరావులు కలిసి పిపిఎల్ కంపెనీకి చెందిన ఎరువుల వ్యాగన్ నంద్యాల రేక్ పాయింట్‌కు వచ్చిందనే సమాచారం ఇవ్వడంతో అక్కడికి వె ళ్ళి తనిఖీ చేశారు. మోహన్‌రావు మాట్లాడుతూ పిపిఎల్ కంపెనికి సంబంధించిన ఎరువుల వ్యాగన్‌లలో 900మెట్రిక్ టన్నుల యూరియా, 905 మెట్రిక్ టన్నుల డిఏపి, 710 టన్నుల 20.20.00.13 వచ్చిందని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు 50శాతం యూరియా అనగా 450మెట్రిక్ టన్నుల యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా రైతు భరోసా కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 450 మెట్రిక్ టన్నుల ప్రైవేట్ డీలర్లకు కేటాయించామని తెలిపారు. జిల్లాలో రబీ పంట కాలం ప్రారంభం కావడంతో రైతులు ఎరువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అలాగే 3వేల టన్నుల క్రిబ్‌కో కంపెనీకి చెందిన వ్యాగన్ రేపు వస్తుందని కావున జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో యూరియా కావాల్సిన రైతులకు యూరియా రైతు భరోసా కేంద్రాలు, డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులకు నానో యూరియా గురించి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, నానో యూరియా వాడడం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. అనంతరం ఆర్కే ఎంటర్‌ప్రైజెస్‌లో తనిఖీ చేసి రికార్డులు, ఎరువుల నిల్వలను పరిశీలించి గోడౌన్‌లలో నిల్వ ఉంచే ఎరువులను హోల్‌సేల్ దుకాణాల వారీగా వేరువేరుగా నిల్వ ఉంచాలన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** జగనన్నతోనే రాష్ట్ర సర్వతో అభివృద్ధి సాధ్యమని మార్కెట్‌యార్డు మాజీ వైస్ ఛైర్మన్ నాగభూషణ్‌రెడ్డి అన్నారు. శనివారం రాంపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ మనేంద్రప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేదల ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, ప్రవీణ్‌కుమార్, హారిక, సుధాకర్‌రెడ్డి, రాజునాయక్, మనోహర్, శ్రీనివాసులు, హనుమంతరెడ్డి, రమేష్, మల్లేశ్వరి, రోజా, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**RGM COLLEGE OF ENGINEERING & TECHNOLOGY**
(Autonomous)
NH-40, Nandyal - 518501, AndhraPradesh. 08514-275203/204

**SPOT ADMISSIONS for I - B.Tech & II - B.Tech (Lateral Entry) on 09.10.2023**
A few seats are vacant in
**I-B.Tech** [ EEE, ME, ECE, CSE, CSE (DATA SCIENCE) & CSE (BS) ]
**II-B.Tech** (Lateral Entry) [ CIVIL, CSE (CYBER SECURITY), CSE (DS), CSE (BS), CSE (AIML), ME ]
The eligible candidates are required to attend in person along with Original certificates and requisite Fee on **09.10.2023 (Monday)** at 9.30 AM. These admissions will be made as per the guidelines by the Convener, APEAPCET- 2023, APECET-2023 and subject to ratification by the competent authority. Candidates admitted in Spot Admissions are not eligible for Fee Reimbursement. For more details visit
**website : www.rgmcet.edu.in.**
**PRINCIPAL**

# క్రైమ్ స్పాట్

## పేకాటరాయుళ్ల అరెస్టు

### రూ.6,680 సీజ్

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలం సంఘపట్నం గ్రామంలో పేకాట ఆడుతున్న నరాల రాజు, మంగలి కంబయ్య, మాబు, తోటరాముడు, షరీఫ్, దూదేకుల దస్తగిరి అను ఆరు మంది పేకాట ఆడుతుండగా వారందరినీ ఎస్.ఐ సుబ్రమణ్యం, సిబ్బంది సహాయంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 6,680 రూపాయలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ సుబ్రమణ్యం తెలిపారు.

## నర్సింగ్ విద్యార్థి మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కొత్తపల్లికి చెందిన నర్సింగ్ విద్యార్థి సురేంద్ర(23) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. సురేంద్ర నగరంలోని ఆర్.ఆర్.క్రిస్టియన్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లోని లాడ్జిలో ఈ నెల 5వతేదీన దిగాడు. 6వతేదీ పరీక్ష ఉండగా ఎంతసేపటి తీయకపోవడంతో బాయ్ తలుపు తెరచి చూడగా రూమ్‌లో విగతజీవిగా కనిపించడంతో లాడ్జి యజమానులు 3వ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి సుబ్బరాయుడుకు సమాచారం ఇవ్వడంతో తన కుమారుడు ఎలా చనిపోయాడో విచారణ చేయాలని ఫిర్యాదు చేయడంతో ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు 3వ పట్టణ సీఐ మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రూ.50లకు ఆశపడి.. రూ.8లక్షలకు టోపీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రూ.50లకు ఆశపడి..రూ.8లక్షలకు మోసపోయాడు ఓ వ్యక్తి. వివరాల్లోకి వెళితే.. నగరంలోని సంతోష్‌నగర్‌లో నివాసముంటున్న సుమిత్‌కుమార్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. వర్క్ ఫ్రమ్ హోమ్‌గా పనిచేస్తూ కర్నూలులో ఉంటున్నాడు. తన మొబైల్‌కు టెలిగ్రామ్ యాప్ ద్వారా వచ్చిన ఓ మెసేజ్‌ను చదివి లింక్‌ను క్లిక్ చేశాడు. అందులో తాము ఇచ్చిన కొన్ని టాస్క్‌లను పూర్తి చేస్తే ఒక్కో టాస్క్‌కు రూ.50లు ఇస్తామని చెప్పడంతో టాస్క్‌లు పూర్తి చేశాడు. రూ.3వేలు అతని అకౌంట్లో పడ్డాయి. అదే లింక్ ద్వారా సంబంధిత మోసగాళ్లను నమ్మి ఛాటింగ్ చేస్తుండగా ఇన్వెస్ట్‌మెంట్ పెడితే మరింత ఆదాయం వస్తుందని చెప్పడంతో నమ్మి అతని బ్యాంక్ వివరాలను చెప్పాడు. ఇదే అదునుగా మోసగాళ్లు అతని బ్యాంకు అకౌంట్ నుంచి రూ.8.13లక్షలను విడతలవారీగా ఇన్వెస్ట్‌మెంట్ పెట్టాడు. అయితే ఆ లింక్, వ్యక్తులు అందుబాటులోకి రాకపోవడంతో మోసపోయానని తెలుసుకొని 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు 4వ పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు.

## వ్యక్తి కిడ్నాప్-8మందిపై కేసు నమోదు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ముజాఫర్‌నగర్‌లో లిక్కర్ గోడౌన్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి మరణాయుధాలతో దాడి చేసిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గూడూరుకు చెందిన వెంకటేశ్వర్లు ముజాఫర్‌నగర్‌లో ఉన్న ఓ అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడన్న అనుమానంతో ఆమె భర్త, తండ్రి అతన్ని కిడ్నాప్ చేసి బెదిరించేందుకు ప్రయత్నించారు. శుక్రవారం రాత్రి వెంకటేశ్వర్లు కిడ్నాప్ చేసి తుంగభద్ర బ్రిడ్జి వద్ద చితకబాదడంతో స్పృహ తప్పిపడిపోయాడు. చనిపోయాడని వదిలివేయడంతో అతను కోలుకొని 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ముజాఫర్‌నగర్‌కు చెందిన శంకర్, వేణు, జగదీష్, కళ్యాణ్, అశోక్, సయ్యద్ రఫీలతోపాటు మరో ఇద్దరిపై ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాతన-కొత్తూరు గ్రామానికి రూ.3.61కోట్లతో చక్కటి రహదారిని నిర్మించారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75సంవత్సరాలు అయినప్పటికీ ఆ గ్రామానికి రహదారి లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. అయితే గత ఎన్నికల ప్రచారానికి వెళ్లిన శ్రీదేవమ్మ తాను ఎమ్మెల్యే అయితే గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.3.81కోట్లతో చక్కటి రహదారిని నిర్మించారు. ఈ సందర్భంగా వైఎస్‌పి సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి చక్కటి రహదారి ఎమ్మెల్యే వేయించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# ఛలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** ఛలో తిరుపతి కార్యక్రమానికి బయలుదేరిన ఆల్ ఇండియా బంజారా సేవా నాయకులు తిరుపతిలోని హాతిరామ్ బాలాజీ మఠాన్ని, పొలాలు, స్థలాలకు సంబంధించి కొన్ని భూములు అన్యాక్రాంతం కావడం వల్ల వాటిని కాపాడుకోవడానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఛలో తిరుపతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు వెంకట రమణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడు, బంజారా గోత్రానికి చెందిన బాలాజీ అనే భక్తుడు 12 సంవత్సరాలు తిరుమల కొండపై రామ పత్రాలు రచించి తపస్సు చేసినటువంటి జ్ఞాని అని తెలిపారు. బంజారాల వంశానికి కలియుగ దైవం శ్రీ హతిరామ్ బాబాజీ వెంకటేశ్వరస్వామితో పాచికలాడేటువంటి భక్తుడు బంజారా జాతికి చెందిన సుగాలిలు అని పిలువబడే బంజారా భక్తుడు అని తెలిపారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానికి వెళ్ళి భక్తులు మొదటగా బంజారా భక్తులు వెంకటేశ్వరస్వామికి బంజారా సంస్కృతి ప్రకారం బోగ్ బందారు కార్యక్రమం నిర్వహించిన తర్వాతే హ థిరామ్ బాలాజీని దర్శనం చేసుకుంటారన్నారు. అయితే తిరుమల తిరుపతి పాలక వర్గం బంజారాల సాంప్రదాయాన్ని, మఠానికి సంబంధించిన ఎన్నో ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. బంజారాలందరూ ఏకమై హథిరామ్ బాలాజీ మఠాన్ని కాపాడుకోవడానికి అక్టోబర్ 8,910 తేదీల్లో జరిగే సమావేశానికి ప్రతి బంజారా నాయకుడు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహానాయక్, ఎస్కె బాలా నాయక్, విజయ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నందవరంలో సాగు, తాగునీటికి వరం అందిస్తాం

★ జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటా వైద్యం

★ ఎమ్మెల్యే ఎర్రకోట

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నందవరం) :** నందవరం మండలంలో సాగు, తాగునీరు సమస్యను శాస్వతంగా పరిష్కారం చూపుతాం అని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరిగిందంటూ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కోన్నారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా నందవరం మండలం నాగులదిన్నె గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్దపెట్టి మరో అడుగు ముందుకేస్తూ జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటివద్దకే వైద్యం అందించే చర్య లు చేపట్టడం జరిగిందన్నారు. వైఎస్ ఆర్ 108 , 104 వాహనాలతో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తే జగనన్న మరింత ముందుకు నడిచి తన పాలనాదక్షతను చాటుకుంటున్నారన్నారు. గుండెవ్యాదితో బాదపడకుండా గంట వ్యవదిలో మనిషిని బతికించేందుకు 45 వేల రూపాలయ ఇంజెక్షన్ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత చాటుకున్నారన్నారు.ఎమ్మిగనూరులో మంచి వైద్యం అందించేందుకు 100 పడకల వైద్యశాల సిద్దం చేస్తున్నాం అన్నారు. ఆదోని – ఎమ్మిగనూరు దారిలో జగనన్న మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు దీంతో ఆదోని , ఎమ్మిగనూరు ప్రాంతాల వారికి ఆరోగ్య సమస్యలను ఇక్కడే పరిక్షించుకోవచ్చని పేర్కోన్నారు. ప్రభుత్వ చేపడుతున్న విలేజ్ క్లీనిక్‌లతో ఇంటింటా వైద్యం అందుబాటులోకి తీసుకువస్తున్నారన్నారు. మునుపెన్నడు ఏప్రభుత్వాలు చెయ్యని సంక్షేమం, అభివృద్ధి ని చేసి చూపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఅన్నారు. జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై పరీక్షలు జరిపి ఉచితంగా ప్రభుత్వమే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. జిఆర్‌పి పూలచింత రిజర్వార్ నుండి నందవరంతో పాటు మండలలోని గ్రామాలకు సాగునీరు తో పాటు తాగునీరు అందించే చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం వైసిపి కన్వీనర్ శివారెడ్డిగౌడు, జిల్లా కార్యదర్శి కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, తిమ్మప్ప, ప్రబాకర్ బుగడి ఈరన్న, లింగమూర్తి, తాశీల్దారు నిత్యానందరాజు. ఎంపిడిఓ దశరథ రామయ్య, ఏపిఎం ఈరన్న, ఈఓఆర్‌డి, ఈశ్వరయ్య, సచివాలయ మండల కన్వినర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## 12లోగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు టెస్ట్ పూర్తి చేయాలి

### – జాయింట్ కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 12లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు టెస్ట్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌన్‌లో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ పనితీరుపై జరుగుతున్న టెస్ట్ విధానాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల పనితీరును పరిశీలించడానికి బెల్ కంపెనీ నుంచి ఇంజనీర్లు రావడం జరిగిందన్నారు. వారి ఆధ్వర్యంలో ఎలాంటి తప్పులు జరగకుండా యాక్సప్టెన్సీ టెస్ట్ పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు నంద్యాల జిల్లాకు మొత్తం 5వేల బ్యాలెట్ యూనిట్లు, 3వేల కంట్రోల్ యూనిట్లు, 4900 వీవీ ప్యాట్స్ రావడం జరిగిందన్నారు. నోడల్ అధికారి ఆర్డీవో ఆధ్వర్యంలో వీటన్నింటిని బెల్ ఇంజనీర్లతో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టె స్ట్ ప్రక్రియకు ఓవరాల్ ఇన్‌చార్జి అధికారులుగా డీఆర్వో పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి వ్యవహరిస్తారన్నారు.



బ్యాలెట్ యూనిట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి : కాటసాని



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**అవుకుమేజర్,న్యూస్ః** ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలన్నీ యధాతథంగా కొనసాగాలంటే జగనన్న ఈ రాష్ట్రానికి అవసరమని బనగానపల్లె శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. అవుకులో శనివారం యువనాయకుడు చల్లా విఘ్నేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన మళ్లీ జగనన్న ఈ రాష్ట్రనికి ఎందుకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మెన్ యర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చల్లా విఘ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక కుటుంబానికి జగన్‌మోహన్ రెడ్డి చేసే కార్యక్రమాల వల్ల మేలు జరుగుతోందని అలాగే వైద్య రంగంలో కానీ, విద్యా రంగంలో కానీ సమూలంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో సహాయాన్ని అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన తదితర కార్యక్రమాల ద్వార ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర కార్యక్రమాల ద్వార పేద విద్యార్థులకు సైతం కార్పోరేట్ విద్యను అందిస్తున్నారన్నారు. బనగానపల్లె శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఎన్నో సమస్యలను పరిష్కరించడమే కాకుండా బనగానపల్లెలో 100పడకల ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పరిషత్ ఛైర్మెన్ పాపిరెడ్డి అన్నారు.

## ఎస్సీసెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబుతో నేను బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ ఎస్సీసెల్ నాయకులు సామూహిక నిరాహారదీక్ష చేపట్టక ఈ దీక్షకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్తాం

**మూడు రాజధానులపై ఉసేత్తని వైసిపి ప్రభుత్వం**

**రీ సర్వేలో తప్పులు జరుగుతున్నాయి**

**కలెక్టరేట్‌లో రైతులతో ధర్నా**

**మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:–** మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఆయన ఏం తప్పు చేశారన్న దానిపై ఇప్పటివరకు కూడా సిఐడి అధికారులు రుజువు చేయలేకపోయారన్నారు. ఏదో ఒక విధంగా చంద్రబాబును జైల్లో పెట్టాలని వైసిపి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. స్కిల్ స్కాంలో మొదట 3 వేల కోట్ల కుంభకోణం అని ఆ తరువాత 330 కోట్లని చివరకు 27 కోట్లు జరిగిందని వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మచ్చలేని నాయకుడిగా వస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని మూడు రాజధానుల పేరుతో భ్రష్టు ప్రకటించారని ఆమె ఎద్దేవా చేశారు. చివరకు మూడు రాజధానుల ఊసే లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రి సర్వేలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రైతుల పొలాల్లో తేడాలు ఉండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రీ సర్వేపై రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. త్వరలోనే రైతులతో కలిసి జరుగుతున్న అవకతవకలను రైతులతో కలిసి కలెక్టరేట్లో వద్దా ధర్నా చేస్తారని హెచ్చరించారు. మూడు రోజుల్లోగా రీ సర్వే పై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. తెదేపాయంలో చేపట్టిన టిట్కో ఇల్లు, మంచినీటి పథకాలు ఇప్పటికీ పూర్తి కాకపోవడం విచారకరమన్నారు




విలేఖర సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

# కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు ఆకలి కేకలు

**సరుకులు లేక చాలిచాలని భోజనం వసతులు**

**దాదాపు 3 నెలల నుంచి సరుకులు లేక చాలిచాలని భోజనాలు**



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్:** బేతంచర్ల పట్టణ సమీపంలోని బనగానపల్లెకు పోయే రహదారిలో గల కస్తూరిబా పాఠశాలలో గత మూడు నెలల నుంచి చాలీచాలని సరుకులతో విద్యార్థులకు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం నాణ్యమైన విద్యను అందించటానికి కస్తూరిభా,మోడల్ స్కూల్ పాఠశాలలను ఏర్పాటు చేసి పౌష్టికాహార లోపం ఏర్పడకుండా ఉదయం టిఫిన్, భోజనంతో సాయంత్రం అల్పాహారంలో మంచి ప్రోటీన్స్ విటమిన్స్ కు సంబంధించిన ఆహారాన్ని అందచేస్తుంది. అందుకు భిన్నంగా బేతంచెర్ల కస్తూరిభా పాఠశాలలో విద్యార్థులకు ఇవ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పాఠశాలలను నాడు నేడు పథకంలో భాగంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, విద్యార్థుల కోసం గోరుముద్ద, అమ్మఒడి, విద్యాధివెన, వసతి దీవెన మొదలగు పథకాలు ప్రవేశపెట్టి కృషి చేస్తున్నారు. బేతంచెర్ల కస్తూరిభా పాఠశాలలో మెనూ ప్రకారం ఉదయం టిఫిను, భోజనం సాయంత్రం అల్పాహారం విద్యార్థులకు పెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




పాఠశాలలో సుమారు 230 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 230 మంది విద్యార్థులకు ప్రతిరోజు పప్పుకు నాలుగు కేజీలు కందిబేడలు, రసం సాంబార్ కు నాలుగు కేజీల కంది బేడలు అవసరం కాగా శనివారం మెనూలో ఉదయం టిఫిన్ లో అర్ధకేజీ పప్పులతో చట్నీ, కేవలం మూడు కేజీల కంది బేడలతో పప్పు , రసం , సాంబారు చేసి అర్దాకలతో విద్యార్థులకు భోజన వసతి కల్పించడం గమనర్హం. అయితే ప్రతిరోజు మెనూలో ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతినెల 25 వ తేదీలోపల విద్యార్థులకు సరిపడా సరుకుల ప్రతిపాదనను పాఠశాల ఎస్ఓ ప్రభుత్వానికి పంపవలసి ఉంటుంది. అయితే బేతంచెర్ల కస్తూరిభా పాఠశాలలో పాఠశాల ఎస్ఓ సరుకుల ప్రతిపాదన పంపినప్పటికి లేక డిస్ట్రిబ్యూటర్ సరుకులు పంపడం లేదా అర్థం కాని పరిస్థితి నెలకొంది. పాఠశాల ఎస్ ఓ అభిధా బేగం ను విలేకరులు వెళ్లి అడుగగా ప్రతి నెల 25 వ తేదీ లోపల సరుకుల ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలిపమని అయితే ఇప్పటివరకు సరుకులు రాకపోవడంతో సొంతంగా సరుకులు తెస్తూ విద్యార్థులకు భోజన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## పేద కుటుంబాల
# ఆర్థిక స్వాలంబనకే నవరత్నాలు



గడపగడపకు కార్యక్రమంలో ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

**(నందవరం)ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రతి పేద కుటుంబంలో నవరత్నాలు అందిస్తూ ఆర్థిక స్వలంబన దిశగా అడుగులు వేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ సగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మిగనూరు వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం నందవరంలో గడప గడపకు వైకాపా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలకు పెన్షెన్లు, సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మన వైకాపా అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం, సంక్షేమపథకాలు అందించడంతో పాటు అభివృద్ధిని అందలం ఎక్కించడం జరిగిందన్నారు. ప్రతి పేదవారి ఇంట ఆర్థిక ఇబ్బందులు తొలిగించే విదంగా సిఎం వైఎస్ జగన్మోన్‌రెడ్డి కరోనా ఇబ్బందులు వచ్చినా ఆదుకున్నారని గుర్తుచేశారు. రైతులకు భరోసా, పంటల బీమా అందించి అన్నదాతలకు ఊరట కలిగించడం జరిగిందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి పాలుపడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకురావాల్సిన బాద్యత మనపై ఉందన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ జె. శివారెడ్డిగౌడు, విరుపాక్షిరెడ్డి ముగతి సర్పంచ్, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎంపిడిఓ దశరతరామయ్య, ఏపిఎం ఈరన్న, ఈఓఆర్‌డి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న
# పనులను పూర్తి చేయండి : సబ్ కలెక్టర్



గడపగడపకు కార్యక్రమంలో ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అధ్యక్షతన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సి మధుసూదన్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా అధికారులకు ఆదోని నియోజకవర్గం పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. గడప గడప మన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నాగలాపురం, చిన్నహరివాణం, కపటి, గణేకల్లు, కుప్పగల్లు, పెద్దహరివాణం గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు ప్రతిపాదనలు వచ్చిన గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు అక్టోబర్ నెల చివరిలోపు టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. మండిగిరి గ్రామాల్లో జలజీవన్ మిషన్, తాగునీరు అందించే కార్యక్రమం టెండరు దశను పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి, పంచాయితీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఖాదర్ బాష, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మురళీధర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ శివ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ భావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శనివారం నగరంలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాల ఆవరణలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ, నరసింహారావు, రాజేశ్వరరెడ్డి, గోవర్ధనగిరి, మంజునాథ్, రాయపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

## భూమా ఆధ్వర్యంలో
# 25వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

### – దీక్షలో పాల్గొన్న లీగల్ సెల్ న్యాయవాదులు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో నంద్యాల లీగల్ సెల్ న్యాయవాదులు మరియు 23వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు దీక్షల్లో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా మాట్లాడుతూ ఇటీవల తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక ఎమ్మెల్యే చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి వివరించారని, పక్క రాష్ట్రాల వారికి చంద్రబాబు చేసిన అభివృద్ధి కనబడుతున్నప్పటికి ఏపిలో మాత్రం ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌లో ఉంచారన్నారు. సీఎం జగన్ అధికారాన్ని అడ్డు పెట్టుకొని వ్యవస్థలను మేనేజ్ చేసి బాబును ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఏపిలో జరిగే ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం సాయంత్రం టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్ అహమ్మద్ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ మనోహర్‌రెడ్డి, నంద్యాల టీడీపీ పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు రాజేశ్వరరెడ్డి, అడ్వకేట్లు నటరాజ్, రమణారెడ్డి, నరేంద్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్షణ

### – శిల్పా భువనేశ్వర్‌రెడ్డి



బాలింతలకు కిట్లు అందజేస్తున్న భువనేశ్వర్‌రెడ్డి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిశ్నాతులైన డాక్టర్లచేత వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమంతో పాటు ప్రజారోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి గర్భిణీలకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమసింహ నాయక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి చింతామణి, ఎంఆర్ఓ రవికుమార్, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, డా.కిరణ్‌కుమార్, డా.దినేష్‌కుమార్, డా.రంజితకుమారి, ఆసుపత్రి సిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత గల యంత్రాలను
# సరఫరా చేయండి: జేసీ



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాణ్యత గల యంత్రాలను సరఫరా చేయాలని జేసీ నారపురెడ్డి మౌర్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సరఫరా చేసే ప్రాసెస్సింగ్, నూర్పిడి యంత్రాల ధర నిర్ణయాలపై జిల్లా ప్రైస్ మానిటరింగ్ కమిటీలో వివిధ కంపెనీల యాజమాన్యాలతో జేసీ సమీక్ష నిర్వహించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాణ్యతతో కూడిన చిరు ధాన్యాలు, పప్పు దినుసులు, నూనెగింజల పంటలకు అవసరమైన ప్రాసెస్సింగ్ నూర్పిడి యంత్రాలను సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి, హార్టికల్చర్ ఆఫీసర్ రామాంజనేయులు, ఆగ్రోస్‌డీఎం, వ్యవసాయ శాఖ ఏడీలు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండాల అలజడి

- ప్లాట్ల స్థలంలో జెండాలు పాతిన నాయకులు
- లబోదిబోమంటున్న విక్రయదారులు
- ప్రభుత్వ స్థలంలోనే జెండాలు పెట్టామన్న నాయకులు



జెండాలు పాతుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** దేవనకొండ మండల పరిధిలోని కుంకనూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని దేవనకొండ టర్నింగ్‌లో లబ్ధిదారులు కొనుకున్న ప్లాట్లలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం జెండాలను పాతారు. విషయం తెలుసుకున్న విక్రయదారులు వారి ప్లాట్ల స్థలంలోకి చేరుకొని విషయం తెలుసుకున్నారు. అందుకు యంఆర్పీయస్ నాయకులు మాట్లాడుతూ మేము జెండాలు పాతిన స్థలం వరకు సర్వే నంబర్ 591 ప్రభుత్వ స్థలమని కాబట్టి జెండాలు పాతామని ఈ స్థలాన్ని ప్రభుత్వం మోడల్ స్కూల్ కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు.సంభంధిత అదికారులు ఈ ప్రభుత్వ స్థలంలో నిష్పక్షపాతంగా సర్వే చేయించి స్వాదీనం చేసుకోవాలని జిల్లాలో అన్ని మండలాలలో విధ్యార్థులకు మోడల్ స్కూల్ ఉందని కేవలం మన దేవనకొండ మండలంలో మాత్రం ప్రభుత్వం స్థలం లేదనే కారణం చేత అధికారులు,నాయకుల నిర్లక్ష్యం కారణంగా మోడల్ స్కూల్ ఏర్పాటు కాలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా జిల్లా సంభంధిత అధికారులు జోక్యం చేసుకొని ప్రత్యేక అధికారులతో సర్వే చేయించి ప్రజలకు నిజా నిజాలు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంఆర్పీయస్ జిల్లా కార్యదర్శి,కార్యదర్శి లక్ష్మణ, మండల అధ్యక్షులు కొత్తపేట మాధన్న, గుమ్మరాళ్ల అంజనేయ, పొట్లన్న వెంకట్రాముడు, వెంకటస్వామి, నరసింహుడు, పాలకుర్తి నాగరాజు, పెద్దరాజు, చెన్నకేశవులు, కుంకనూరు మాల మహానాడు నాయకులు నాగరాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాములమ్మ కుటుంబసభ్యులు

### మేము రిజిష్ట్రేషన్ చేయించుకున్నాం : రాములమ్మ

దేవనకొండ గ్రామానికి చెందిన రాములమ్మ మాట్లాడుతూ మేము మా కుటుంబ సభ్యులు గత నెలలోనే మూడు ప్లాట్లను రిజిష్ట్రేషన్ చేయించుకున్నామని ఇప్పుడు ప్రభుత్వం స్థలమని యంఆర్పీయస్ నాయకులు జెండాలు పెడితే మా పరిస్థితి ఏమిటని రాములమ్మ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలు ఖర్చుతో మాకు స్థలం ఉండాలనే ఉద్దేశ్యంతో ఏడున్నర సెంట్ల స్థలం కొన్నామని మేము ఎవరిని అడగాలని ఆవేధనను వ్యక్తం చేశారు. అధికారుల వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## పేద ప్రజలకు ఇంటి దగ్గరికి వైద్యం : ఎమ్మెల్యే ఆర్థర్



**పాములపాడు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఇంటి వద్దకే వైద్యం అందిస్తున్నారని అన్నారు మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అనారోగ్యంతో బాధపడే వారిని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వాలంటీర్ల సహాయంతో గుర్తించి అవసరమైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి జిల్లా స్థాయి వైద్యులతో చికిత్స అందించడమే కాకుండా ఏదైనా సమస్య ఉంటే ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ మరియు కార్పొరేట్ హాస్పిటల్లో సేవలందిస్తామని అన్నారు పేద ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఒక రూపాయి ఖర్చు లేకుండా జిల్లా స్థాయి వైద్య సేవలను గ్రామాలలోనే అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్వో రత్న రాధిక, ఎంపీడీవో గోపికృష్ణ, డాక్టర్లు నాగలక్ష్మి దేవి, గులాబ్బా, చిరంజీవి, జాబీర్, నవ్య శ్రీ ,నవీన్, వేంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ, ఇస్కాల సర్పంచ్ మౌలాలి, కో అప్షన్ నెంబర్ ముర్తుజావలి, వైసిపి నాయకులు ముడియాల రమణారెడ్డి, రమణారెడ్డి గంటా రమేష్, రాములమ్మ జబ్బర్, వైద్య సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తల రక్తదానం



రక్తదానం చేస్తున్న తెలుగుదేశం కార్యకర్తలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి జన్మదినం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి బాబుల్లా ఆధ్వర్యంలో కార్యకర్తలు రక్తదానం ఏర్పాటు చేశారు. విజయ బ్లడ్ బ్యాంకు రక్తదాన శిబిరం, నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. బాబుల్లా మాట్లాడుతూ ఏవీ సుబ్బారెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదే విధంగా రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు మీద ఎటువంటి ఆరోపణలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి కేసులు బనాయించి జైలుకు పంపిన అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో రియాజ్, ఖాదర్ కమల్, బబ్లు, నవీన్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మళ్లీ సిఎం కావాలి..



మాట్లాడుతున్న వైసిపి నాయకులు నారాయణ స్వామి,

**హొలహర్వి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగనన్నే మళ్లీ సిఎం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని వైసిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన హొలహర్విలో ఎంపిపి నెట్టేకంటమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నవరత్నాల వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వైఎస్‌జగన్‌ను ప్రజలు మళ్లీ సిఎం కావాలని కోరుతున్నారని జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఇంటికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు.అలాగే రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఎరువులు అందించారని అన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి లింగప్ప, కన్వీనర్ భీమలింగప్ప చౌదరి, సొసైటి చైర్మన్ హర్దగేరి శ్రీనివాసులు, రాంభీంనాయుడు, రాజశేఖర్, చెన్నయ్య, కృష్ణలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కొత్తపల్లిలో దీక్ష



మాట్లాడుతున్న టీడీపీ మండల కన్వీనర్ నారపురెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో శనివారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు మండలంలోని అన్ని గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నారపురెడ్డి, మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జడ్డు వెంకటరెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరు వెంకట్‌రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఒక్క రోజు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సాయంకాలం వేళ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, అధికార ప్రతినిధి కాకరవాడ వెంకటస్వామిలు దీక్ష చేస్తున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ దీక్షలో బుచ్చిరెడ్డి, లింగస్వామి గౌడు, నాగేశ్వర్‌రావు యాదవ్, లింగన్న, రహీంఖాన్, శేఖర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టిన చిన్నపిల్లల రక్షణ కిట్ల పంపిణీ



ఆశాలకు చిన్నపిల్లల రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రామనాథం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఆశాలకు హోమ్ బేస్ట్ న్యూ బార్న్ కేర్ సంబంధించిన కిట్లను జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ రామనాథంలు పంపిణీ చేశారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయంలో వీటిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క శిశువును జాగ్రత్తగా వారి ఆరోగ్యాలను పరిశీలించాలని పుట్టిన తరువాత 3,7,14,21,28,42 రోజులలో ఆరుసార్లు శిశువులను సందర్శించాలని వారికి ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరగా వారికి వైద్య సేవలు అందే విధంగా చూడాలని తెలిపారు. రామనాథం మాట్లాడుతూ ప్రతి ఆశా గృహ సందర్శనలకు వెళ్లినప్పుడు వీటిని మీ వెంట తీసుకుని వెళ్లి పిల్లలకు ఇచ్చి వారిని ఆడిస్తూ సమస్యలను గుర్తించి దగ్గరలో ఉన్న వైద్యులకు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జగదీష్‌చంద్రరెడ్డి, నోడల్ అధికారి డాక్టర్ కాంతారావులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ

**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ మండల పరిధిలోని కుంకనూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటేష్ రెడ్డి,సామాన్యశాస్త్ర ఉపాధ్యాయురాలు కేజియా రాణిలు తమ సొంత డబ్బుతో క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనభరచడంతో వారికి ఈ చిన్న బహుమానంగా 25 జతల క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థులు క్రీడలతో పాటు మంచి చదువులు కూడా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కర్నూలు అమిలియో ఆస్పత్రి వారి సహకారంతో కౌతాళంలోని ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు కౌతాళం మండల అధ్యక్షులు రాజబాబు, ఎంఎస్పీ మండల అధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ తెలిపారు. ఈ మేరకు శనివారం వారు అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరంలో ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

## జీతాలు చెల్లించాలి
### యుటిఎఫ్ డిమాండ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రెండు, మూడు నెలలుగా అరకొరగా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లిస్తూ, ఈనెల 7వ తేదిన వచ్చినా జీతాలు చెల్లించకపోవడం దారుణమని మండల యుటిఎఫ్ అధ్యక్షులు కృష్ణనాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 7వేల మంది ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడిలు కేటాయించక ఉపాధ్యాయులకు జీతాలు, బిల్లులు చేయడం సాధ్యంకాలేదని, అందువల్ల జీతాలు లేక మూడు నెలల నుండి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఐడిలు రాని ఉపాధ్యాయులు ఇంకా ఉన్నారని, వారికి కూడా జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిలర్ బొజ్జన్న, యుటిఎఫ్ నాయకులు సాలయ్య, లోకేశ్వరి, నాగాంజనేయులు, పాల్, నాగమద్దయ్య, మారతమ్మలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల యుటిఎఫ్ అధ్యక్షులు కృష్ణనాయక్

## ప్రజల ఆరోగ్యమే సిఎం జగన్ లక్ష్యం
### ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకోసమే నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆయా నగరాలు, పట్టణాలు, గ్రామాలలోని ప్రజల సమక్షంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి, అందుకు సంబంధించిన వైద్య సేవలను ఉచితంగా అందించి, మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్‌సిపినేనని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని యు.కొత్తపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీమీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో రాష్ట్రంలోని ప్రజలు ఎవ్వరు కూడా ఇబ్బందులు పడకూడదన్న ముఖ్య ఉద్దేశ్యంతోనే నేడు ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడికే నిపుణులైన వైద్యులను నేరుగా ప్రజల వద్దకే పంపించి, వారికి కావాల్సిన వైద్య సేవలు అందిస్తున్నారని, అనారోగ్యంతో ఎవ్వరు కూడా బాధపడకూడదనే వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్యానికి సంబంధించిన మందులను కూడా ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే డోన్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, శ్రేయస్సే ముఖ్యంగా, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి నేడు ప్రజల కష్టసుఖాలలో తాను ఉన్నానంటూ అనేక అభివృద్ధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

పనులు చేపట్టి, డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్న ఘనత మన రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిదేనన్నారు. అలాగే ప్రజల కోసమే, మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడకూడదన్న ఒకేఒక్క కారణంతోనే నేడు 100 పడకల ఆసుపత్రిని నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వించతగ్గ విషయమన్నారు. కావున రాబోయే ఎన్నికలలో కూడా ప్రజల కోసం, వారి భవిష్యత్తు కోసం ఆరాటపడే మన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని, రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలను గెలిపించుకొని ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీవిద్య, ఎంపిటిసి జానకిరామ్, కోఆప్షన్ మెంబర్ హుస్సేన్, గ్రామ నాయకులు బద్రి, హుస్సేన్, హనుమంతు, మహేష్, మిన్నల్ల, కట్టుబడి రసూల్, డోన్ మండల సోషల్‌మీడియా కోకన్వీనర్ ఉడుములపాడు తోపిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు రావాలి

## -మాజీ మంత్రి అఖిలప్రియ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తు కోసం నిత్యం తపించే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి రావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం మండలంలోని నేలంపాడు గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకుడు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కాంతి క్రాంతి కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు, కాగడాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ తప్పు చేయకుండా చంద్రబాబును జైల్లో ఉంచారని లక్ష కోట్ల అవినీతితో ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న జగన్ అవినీతి బురదలో నిండా మునిగి ఆ బురదను అందరికీ అంటించాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టాలని చూసినా ఎన్ని కష్టాలు పెట్టాలని చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎక్కడ కూడా భయభ్రాంతులకు



గురి కాలేదు. ఈ ప్రభుత్వము వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రబాబు నాయుడు గారిని అరెస్ట్ చేస్తే అందరూ భయపడి ఇళ్లల్లో కూర్చుంటారని చెప్పి అనుకున్నారు ఈరోజు ప్రతి ఒక్కరు కూడా సైనికుల్లా పని చేస్తున్నార న్నారు. చాలా శాంతియుతంగా మేమందరం కూడా దీక్షలు ధర్నాలు చేస్తున్నా మన్నారు. మళ్ళీ లోకేష్, మా నాయకులను కార్యకర్తలు కానీ ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేస్తే ఎమ్మెల్యే ఇళ్లకే మేము ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి టిడిపి రాష్ట్రమైన డిసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష, నాయకులు వెంకట్ రాంరెడ్డి,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన లేని జగనన్న ఆరోగ్య సురక్ష



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక మైయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి పింజరి దస్తగిరి అద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అయితే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నికి గ్రామంలోని కొంతమంది రోగాలు భారిన పడిన కొందరు వ్యాధిగ్రస్తులు శిబిరానికి చేరుకున్నావారికి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరికొందరికి వైద్య శిబిరం ఉన్నట్లు సమాచారం తెలియక పోవుడంతో మరికొందరు వ్యవసాయ పనులు వెళ్లి పోవడంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వెలవెల పోయింది. అయితే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. మండల తాహశీల్దార్ వీరేంద్రగౌడ్. ఈవోఆర్డీ జనార్దన్. గ్రామ సర్పంచ్ మాల రామాంజనేయులు. మాజీ ఎంపిపి రఘు రాముడు. పంచాయతీ కార్యదర్శి పింజరి దస్తగిరి. విఆర్వోలు నరసన్న. హెచ్. వీరారెడ్డి. ముక్కరన్న. అర్లప్పలు పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వారువైద్యులకుసూచించారు. వివిధ జబ్బులు కల్గిన 350 మంది రోగులకు వైద్య పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ తాహిర్. సుస్మిత. డాక్టర్. మదుసాయి. తస్లీమాబాను. సిహెచ్ ఒ. క్రృష్ణ మోహన్. హెల్త్ సూపర్ వైజర్ల. ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి. ఎఎన్ఎంలు. సచీ వాలయ సిబ్బంది. అంగన్వాడీ కార్యకర్తలు. ఆషావర్కర్లు. గ్రామ వాలంటీర్లు. తదితరులు పాల్గొన్నారు.

## పోలూరు గ్రామంలో

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ : నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని ఆర్సీఎం ఎయిడెడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఘనంగా నిర్వహించినట్లు నంద్యాల మార్కెట్ యార్డు చైర్మెన్ పోలూరు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల పట్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందనడానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమే నిదర్శనమని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందిస్తూ అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ క్యాంపులో ఈసీజి, యూరిన్, హిమోగ్లోబిన్, షుగర్, తదితర వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలపై సమగ్రమైన విచారణ జరిపి

# చర్యలు తీసుకోవాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో శ్రీనివాస్ రెడ్డి పై తక్షణమే సమగ్రమైన విచారణ విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి .రామకృష్ణ, ఏపీ రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి ఏ .కృష్ణ, ఏపీ రైతు సంఘం కర్నూలు మండలం కార్యదర్శి మృత్యుంజయ డిమాండ్ చేశారు. ఈరోజు కార్మిక కర్షక భవన్లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి రాజకీయ నాయకుల అండ చూసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అవినీతిహద్దుపద్దు లేకుండా ఉందని కల్లూరు మండలం లో నకిలీ విత్తనాలు స్వైర విహారం చేస్తున్నాయంటే ఈయన గారి చలువేనని కావలసినంత ముడుపులు తీసుకుని య దేచ్ఛగా అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని వారు అన్నారు. ఇటీ వల రాఘవేంద్ర సీడ్స్ షాపులో కాలం తీరిన మిరప విత్తనాలు ఉల్చాల రైతుకు అమ్మగా వెంటనే డీ.ఎ.వో గారికి చరవాణి ద్వారా కంప్లైంట్ చేయగా కల్లూరు ఏవో నీ విచారణ నిమిత్తం ఆదేశించడం అయినది శ్రీనివాసరెడ్డి సదరు షాపు దగ్గరికి పోయి వారితో మంతనాలు జరిపి నకిలీ విత్తనాలు అనే విషయం తప్పుడు సమాచారం అని ( ఫేక్)ఆయన డి ఎ ఓ కు నివేదిక ఇచ్చారు. విషయం పత్రికలలో కూడా ప్రచురితమైంది నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు అమ్మినవారికి ఆయన యొక్క సహకారం ఎలా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు అని వారన్నారు . సదర్ షాపు వారు కాలం చెల్లిన విత్తనాలు అమ్మిన పరిస్థితి మరొకసారి





మాట్లాడుతున్న రామకృష్ణ

జిల్లా అగ్రికల్చర్ ఆఫీస్ అధికారులకు రైతు విన్నవించగా ఏడీ శాలిరెడ్డి మరొకసారి విచారణ నిమిత్తం పంపగా కాలం చెల్లిన విత్తనాలు అమ్మి నారని నిర్ధారణ చేసి ఆ షాపును సీజ్ చేయడం జరిగినది. ఇదొక్క ఉదాహరణ చాలు ఆయన ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు ఫర్టిలైజర్స్ షాపుల దగ్గర మామూలు ఏ రకంగా వసూలు చేస్తున్నాడో చెప్పవలసిన అవసరం లేదు. అంతేకాక రైతుల పట్ల అహంభావపూరితంగా మాట్లాడతాడని మండలంలోని రైతులు అనేకమంది వాపోతున్నటువంటి పరిస్థితి ఉంది ఈయనకు రాజకీయ పలకబడి ఉండడం వలన రైతులు ఫిర్యాదు చేయడానికి జంకుతున్నటువంటి పరిస్థితి ఉంది కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని కల్లూరు ఏవో శ్రీనివాసరెడ్డి పై సమగ్రమైన విచారణ చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. శ్రీనివాసరెడ్డికి వచ్చే ఆదాయము ఆయన కున్న ఆస్తులపైన విచారణ జరిపితే ఆయన అవినీతి అక్రమాలు బయటపడతాయని వారు కోరారు. ఏవో శ్రీనివాస్ రెడ్డినీ కల్లూరు మండలం నుండి బదిలీ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థికి సన్మానం..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన రేషన్ డీలర్ మహబూబ్ బాషా, షహనాజ్ బేగం దంపతుల కుమార్తె ఆణిముత్యం షేక్ సమ్రీన్ వైద్య విభాగంలో ప్రభుత్వ కోటలో ఏ క్యాట్ లో ఎంబిబిఎస్ సీటును సాధించడం సంతోషకరంగా ఉందని టీడీపీ నాయకులు తురేగల్ నజీర్ అహమ్మద్, ఉసేన్ సాబ్ లు పేర్కొన్నారు. శనివారం ఆమె నివాసానికి వెళ్లి శాల్వా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో పట్టిదలతో సీటు సాధించడం ఎమ్మిగనూరుకు ఎంతో గర్వకారణం అన్నారు. పట్టుదలతో సాధిస్తే ఏదైనా విజయం సులభం అవుతుందన్నారు. విద్యార్థులు సమ్రీన్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కోర్సును పూర్తి చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీం, అబ్దుల్లా, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి సన్మానిస్తున్న దృశ్యం

**తహసీల్దార్ కార్యాలయంలో :** ఎమ్మిగనూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో షేక్ సమ్రీన్ ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల తహసీల్దార్ ఆంజనేయులు సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇష్టమైన రంగాలను ఎంచుకొని ముందుకు సాగితే ఉన్నతంగా ఎదుగుతారు అన్నారు. వైద్యరంగంలో సీటు సాధించడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురు రాజారావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, డీలర్ల సంఘం నాయకులు ఆనంద్ షేక్ అహ్మద్ గుడికల్ రాముడు, తిమ్మారెడ్డి, రవి, నరసింహులు ,రామలింగడు, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదలయ్యే వరకు పోరాటం ఆగదు.!

## చంద్రబాబుకు సంఘీభావంగా కాంతితో క్రాంతి



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కమ్ముకున్న ఆంధ్రప్రదేశ్ లో వెలుగులు నింపాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే బీవీ నివాసంలో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కాంతితో క్రాంతి కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులతో చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి చేతకాని పాలనతో ఆంధ్ర రాష్ట్రం అంధాకారంలోకి వెళ్లిపోయిందన్నారు. మరలా రాష్ట్రం వెలుగులోకి రావాలంటే చంద్రబాబు వల్లనే అవుతుందన్నారు. చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా మచ్చలేని చంద్రుడే అన్నారు. చిమ్మ చీకటిలో ఉన్న వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్న. చంద్రబాబు విడుదల అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఆఖరి వరకు ఎల్లెల్సీ ద్వారా రైతులకు సాగునీరు

## – జిల్లా రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మీరెడ్డి

**అదోని, మేజర్‌న్యూస్ :** రైతులు వేసుకున్న పంటల సాగు నిమిత్తమై ఏప్రిల్ ఆఖరి వరకు ఎల్లెల్సీ ద్వారా సాగునీరు అందించాలని ఆం.ప్ర. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రైతులు వేసుకున్న పంటలకు ఏప్రిల్ ఆఖరి వరకు సాగునీరు అందేదని, అయితే ఈ సంవత్సరం రైతులు వేసుకున్న పత్తి, మిరుప పంటలు ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్న తరుణంలో ఎల్లెల్సీ ద్వారా సాగునీటిని నవంబర్ ఆఖరి వరకు మాత్రమే అందిస్తామని అధికారులు చెప్పడం చూస్తే గోరు చుట్టు రోకలిపోటు అనే చందంగా ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈనెల 9వ తేదిన సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. సాగునీటి కోసం చేస్తున్న ఈ ధర్నాలో రైతులు, పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కృష్ణా జలాల పంపిణీలో రాయలసీమకు తీరని అన్యాయం

– టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిచంద్రయాదవ్



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కృష్ణా జలాల పంపిణీలో రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని, ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు జలాల పంపిణీపై ఏనాడూ కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన పాపాన పోలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ అన్నారు. శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు గౌరు వెంకటరెడ్డి, మల్లెల రాజశేఖర్‌గౌడ్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, వై.నాగేశ్వరరావుయాదవ్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీపై పోరాడిన చంద్రబాబు సీమద్రోహినా..? నాలుగున్నరేళ్లుగా నోరు విప్పని రాయలసీమ సింహమా, సీమ ద్రోహులు ఎవరో, మేలు చేసిందెవరో, చంద్రబాబు ఇచ్చిన వివరణతో తేటతెల్లమైపోయిందని విమర్శించారు. కేసీఆర్‌ను ప్రశ్నించే ధైర్యం, కేంద్రాన్ని నిలదీసే దమ్ము వైసీపీ ప్రభుత్వానికి లేవని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 2017లో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయమని కేంద్రం దృష్టికి సీఎం తీసుకెళ్లలేదని, జలశక్తి మంత్రిని కోరిన దాఖలాలు లేవన్నారు. కృష్ణా మిగులు జలాలు హక్కు కోరబోమని 2005లో ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు రాసి ఇచ్చారని, అయితే చంద్రబాబు 2015 సంవత్సరంలో మిగులు జలాల కోసం పోరాటాలు చేశారని, గుర్తు చేశారు. తెలంగాణకు వ్యతిరేకంగ ఒక్క మాట మాట్లాడలేని అసమర్ధ సీఎం, రాయలసీమ ఎడారిగా మార్చాలని చూస్తున్నారన్నారు. తెలంగాణలో జగన్మోహన్‌రెడ్డి బినామీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు రూ.వేలకోట్ల కాంట్రాక్టర్లు చేస్తున్నారని, అందరూ కలిసి రెండు రాష్ట్రాలను దోచుకుంటున్నారని విమర్శించారు. సీఎం ఢిల్లీ టూర్ ఎందుకో స్పష్టం చేయాలని నిలదీశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీజీ నరసింహులుయాదవ్, వైకుంఠం మల్లికార్జునచౌదరి, సోమిశెట్టి నవీన్, పోతురాజురవికుమార్, నంద్యాల నాగేంద్ర, జేమ్స్, పెరుగు పురుషోత్తంరెడ్డి, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పందుల బెడద.. అన్నదాతలకు వ్యథ



పందులు నాశనం చేసిన మొక్కజొన్న పంట

**గడివేముల, మేజర్‌న్యూస్ :** కష్టాన్ని నమ్ముకుని శ్వేదాన్ని చిందించే అన్నదాతలకు అడుగడుగునా అగచాట్లు తప్పడం లేదు. మొన్నటి వరకు వానలు లేక రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులకు పందులు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తి, మొక్కజొన్న పొలాల్లోకి చొరబడి భీభత్సం సృష్టిస్తున్నాయి. పంటలను నాశనం చేస్తూ తీరని నష్టాన్ని మిగుల్చుతున్నాయి. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు పత్తి, వరి, మొక్కజొన్న, తదితర పంటలను సాగు చేశారు. మండల కేంద్రంలోని గడివేములలో ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న మొక్కజొన్న పంట పొలాల్లో పందులు గుంపులుగా చేరి దండయాత్రలు చేస్తున్నాయి. పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసమైంది. గడివేములకు చెందిన మహమ్మద్ హుస్సేన్, చాంద్‌బాష, హుస్సేని అనే రైతులు మొక్కజొన్న పంటలను సాగు చేశారు. పొలంలో పందులు స్వైర విహారం చేసి ధ్వంసం చేశాయి. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు బోరుమంటున్నారు. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని ఇప్పుడు 5 క్వింటాళ్లు దిగుబడి వచ్చే పరిస్థితి లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ ర్షాభావ కారణంగా నీటి సౌకర్యం ఉన్న చోటనే మొక్కజొన్న వేశామని పందులు గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లోకి వస్తూ నాశనం చేస్తున్నాయని అన్నారు. పందుల నిర్వాహకులకు పలుమార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. అధికారులు స్పందించి పందుల బెడద నుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# అరాచక పాలనకు అంతం తప్పదు

డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు అంతం తప్పదని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం పట్టణంలోని కేఈ.కృష్ణమూర్తి నగర్‌లో కాంతితో క్రాంతి కార్యక్రమం కాగడాలతో, కొవ్వొత్తులతో, టార్చ్‌లైట్‌తో మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్యల ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలసల రామకృష్ణ, గంధం శ్రీనివాసులు, మురళీకృష్ణగౌడ్, ప్రజావైద్యశాల మల్లికార్జున, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, రాముడు, మహమ్మద్‌రఫి, గోవిందరెడ్డి, హరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

## భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే : టి.జి భరత్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** భవిష్యత్తు అంతా తెలుగుదేశం పార్టీదేనని ప్రజలకు తెలిసి పోయిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం నగరంలోని 5వ వార్డు చిత్తారివీధిలో టిడిపి నేతలు మెహబూబ్ ఖాన్, రమీజ్ ఆధ్వర్యంలో హినయత్, సద్దాం బృందం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ వీరికి కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీ బలపడుతోందన్నారు. అందుకే అధికార పార్టీని వీడి టిడిపిలో చేరేందుకు యువకులు ముందుకువచ్చారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ నాలుగున్న సంవత్సరాల పాలనకు తేడా ఏంటో ప్రజలందరూ గమనించాలని కోరారు. పన్నులతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. ప్రజలు ఆలోచించాలని, ఎన్నికల సమయంలో వచ్చి మాయాబజార్ మాటలు చెప్పి మోసం చేసేవాళ్లని ఎప్పటికీ నమ్మకండని భరత్ కోరారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం డెవలప్ అవుతుందన్నారు. ఇక తనకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తానని చెప్పారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రంలో టిడిపి నేతలు బాలు, షఫిఉల్లా, సురేష్, అంజి, కిట్టు, సుశీలమ్మ, లలితమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కాంతితో క్రాంతి..

### చీకట్లు పోయి వెలుగులు రావాలి..



కాంతితో క్రాంతిలో భాగంగా కొవ్వొత్తులతో కోట్ల సుజాతమ్మ

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** తెదేపా యువ నాయకులు జాతీయ కార్య దర్శి నారా లోకేష్,నారా భువనే శ్వరి, బ్రహ్మణిలు ఇచ్చిన పిలుపు మేరకు ఆలూరు టీడీపీ ఇంచార్జి కోట్ల సుజాతమ్మ కాంతి తో క్రాంతి కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు, మహిళలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించారు. ఆమె మాట్లాడుతూ చీకట్లు ను తరిమి రాష్ట్రంలో వెలుగులు నింపాలని వైసీపీ ప్రభుత్వం చీకటి పాలన చేస్తుందన్నారు. చందమామకు మచ్చ ఉందేమో చంద్రబాబుకు లేదన్నారు. ప్రజలు వైసీపీ ని తరిమికొట్టాలన్నారు.

### చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ

## దస్తగిరి నాయుడు మోకాళ్ళ నడకతో కొండపైకి

### సంఘీభావం తెలిపిన గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దస్తగిరి నాయుడు సుంకులమ్మ దేవాలయం నుండి అయ్యకొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు మోకాళ్లపై నడుస్తూ యాత్ర చేశాడు. టిడిపి పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి ఆశీస్సులతో గ్రామ సీనియర్ నాయకులు రంగస్వామి రెడ్డి సహకారంతో మోకాళ్లపై యాత్రను ఎం బి దస్తగిరి నాయుడు దిగ్విజయంగా పూర్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు భట్టు సుబ్బరాయుడు, కరీం బాషా జిలానీ, షేక్షా టు, మోటో వెంకటేశ్వర్లు, గొల్ల తిమ్మయ్య తెలుగు శివ బి హనుమన్న వడ్డే బజారు రంగముని వడ్డె నాగేశ్వరరావు, షేక్ మహమ్మద్ నబి రసూల్ బట్టు నారాయణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

### కన్యకా పరమేశ్వరి దేవి

# శరన్నవరాత్రోత్సవాలకు భారీ ఏర్పాట్లు

-ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షులు వినోద్‌కుమార్

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఈనెల 15 నుంచి 26 వరకు జరిగే కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవాలకు భారీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం అమ్మవారి శాలలో ఆయన దసరా శరన్నవరాత్రో త్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో లాగే ఈ ఏడాది కూడ ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 15న దేవి శెట్టి మిల్లులో తోట ఉత్సవం నిర్వహిస్తు న్నామన్నారు. 21న బిందెసేవలో భాగంగా అమ్మవారు ఆర్యవైశ్యుల ఇంటి వద్దకు వెళ్లి పూజలు అందుకుంటారన్నారు. 22న దుర్గాష్టమి రోజున మహిషాసుర మర్దని దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం ఇస్తారన్నారు. అలాగే చండీ హెూమం నిర్వహిస్తామన్నారు. 24న విజయదశమి రోజున సాయంత్రం శమీ దర్శనం ఉంటుందన్నారు. రాత్రికి అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. గ్రామోత్సవంలో గతంలో లాగే అన్ని రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వినోద్‌కుమార్ తెలిపారు. ఈనెల 15 నుండి ప్రతినిత్యం ఉదయం సుప్రభాత సేవ మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి క్షీరాభిషేకం , శ్రీ నగరేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, ఉభయ దారులు చే పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం మహా మంగళహారతి.. జప హెూమాలు ఉంటాయని తెలిపారు. ఉత్సవ వివరములు:దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రతినిత్యం ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్ తెలిపారు. ఈనెల 15న శ్రీ రాజరాజేశ్వరి అలంకారం, 16న శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, 17న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 18న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం, 19న శ్రీ ఉపాంగ లలితా దేవి అలంకారం, 20న శ్రీ మహా సరస్వతి దేవి అలంకారం, 21న శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 22న దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారం,23 న శ్రీ దుర్గా దేవి అలంకారం, 24 న శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం, రాత్రి తొట్టి గ్రామోత్సవం 25న అమ్మవారి పాన్పు సేవ అలంకారాలు ఉంటాయని అధ్యక్షుడు వినోద్ కుమార్ తెలిపారు. ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నిరంజన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాదం శెట్టి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి రవీంద్రనాథ్, లగిశెట్టి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కోశాధికారి వంకదార రాజేంద్రప్రసాద్, రవిశంకర్, నగేష్ కుమార్, నాగేశ్వరరావు, కిషోర్ కుమార్, సుధాకర్, చక్రపాణి, మురళీకృష్ణ, సురేష్ కుమార్, ఆరవేటి వెంకటసుబ్బయ్య, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, మహేష్ కుమార్, ఆలయ గుమాస్తా నూకల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్‌కుమార్